క్లుప్తంగా

విద్యా సంస్థల్లో సమస్యలు పరిష్కరించాలి



నిజామాబాద్‌నాగారం: నగరంలో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం మేయర్ నీతూకిరణ్‌కు విన్నవించారు. నగర కార్యదర్శిమహేష్ మాట్లాడుతూ.. నగరంలోని ప్రభుత్వ పాఠశాలలు సమస్యలకు నిలయంగా మారుతున్న పట్టించుకోవడం లేదన్నారు. మేయర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారని అన్నారు. నాయకులు గణేష్, సాయి, బాబు రావు, నితిన్ పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల జేఏసీ ఆధ్వర్యంలో 12న నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడురామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

10న అంగన్‌వాడీ డిమాండ్స్ డే

ఖలీల్‌వాడి: దేశ వ్యాప్తంగా అంగన్‌వాడీ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం 10న అంగన్‌వాడీ డిమాండ్స్‌డేను నిర్వహిస్తున్నామని, సిబ్బంది జయప్రదం చేయాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవగంగు, స్వర్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిరసన కార్యక్రమంలో జిల్లాలోని అంగన్‌వాడీ టీచర్లు ఆయాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి



నిజామాబాద్‌అర్బన్: ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని తపస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పరిశె కృష్ణవేణి, బట్టు బద్రీనాథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని ఏబీవీపీ కార్యాలయంలో శనివారం తపస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం పాఠశాల అభివృద్ధికి కోసం పాటుపడాలని తెలిపారు. సభ్యులు గురు చరణ్, పాలేటి వెంకట రావ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రాగన్ ఫ్రూట్‌తో ఇమ్యూనిటీ పెరుగుతుంది



మోపాల్(నిజామాబాద్‌రూరల్): డ్రాగన్ ఫ్రూట్ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరమని, రోగ నిరోధక శక్తిని పెంచుతుందని ఐఎంఏ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ జలగం తిరుపతిరావు పేర్కొన్నారు. మండలంలోని కంజర్ గ్రామశివారులో రాయల్ డ్రాగన్ ఫ్రూట్ ఫాంను శనివారం అసోసియేషన్ ప్రతినిధులు సందర్శించారు. తిరుపతిరావు మాట్లాడుతూ క్రమం తప్పకుండా డ్రాగన్ ఫ్రూట్ తీసుకోవడం వల్ల మధుమేహాన్ని నియంత్రించవచ్చని అనేక అధ్యయనాల్లో వెల్లడైందన్నారు. వైద్యులు నాగమోహన్, భూమారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, దినేష్, ఆనంద్, చంద్రకాంత్, నరేష్, మురళీ కృష్ణ, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

11న బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడి రాక



నిజామాబాద్‌నాగారం: ఈ నెల 11న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ జిల్లాకు విచ్చేస్తున్నారని జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కేర్ డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోని అన్ని బీసీ కులాల నాయకులు ప్రతినిధులు హాజరు కావాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్స ఆంజనేయులు, మాడవేడి వినోద్ కుమార్, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, లక్ష్మణ్ గౌడ్, పూల్గం మోహన్, రామకష్ణ, సంజీవ్, గోపాలకష్ణ ,రమణ స్వామి పాల్గొన్నారు.

నగరంలో దోమల స్వైర విహారం

- ఫాగింగ్ చేపట్టని అధికారులు
- ఇబ్బందుల్లో ప్రజలు



ఖాళీ ప్రదేశాల్లో అధ్వానంగా మారిన పరిసరాలు



నగరంలోని గంగాస్థాన్ రహదారిపై నిలిచిన వర్షపు నీరు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని పలు డివిజన్ కాలనీల్లో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ఆయా కాలనీల్లోని డ్రెయినేజీలు, ఖాళీ ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిలో మున్సిపల్ సిబ్బంది ఫాగింగ్ చేపట్టకపోవడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని నగరవాసులు ఆరోపిస్తున్నారు. అయినా పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు.

ఇదీ పరిస్థితి..

నగరంలో 60 డివిజన్లు ఉన్నాయి. 3.99లక్షల జనాభా ఉంది. ఒక్కో డివిజన్ పరిధిలో 6కుపైగా కాలనీలు ఉన్నాయి. కానీ ఆయా కాలనీల్లో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. ముఖ్యంగా ఓపెన్ స్థలాల్లో అయితే డ్రెయినేజీతో పాటు, వర్షాపునీరు ఇతర ఇళ్లలో నుంచి వచ్చే నీరు రోజుల తరబడి నిల్వ ఉంటుంది. దీంతో దోమలు వృద్ధి చెంది, స్వైర విహారం చేస్తున్నాయి. ఈక్రమంలో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

అధ్వానంగా డ్రెయినేజీలు..

నగరంలోని ఆయా కాలనీల్లో మురుగునీటీ కాలువలు అధ్వానంగా ఉన్నాయి. మురుగునీరు ఎక్కడ పడితే అక్కడ నిల్వ ఉంటుంది. దీంతో దోమలు పెరుగుతున్నాయి. ఖచ్చితంగా ఫాగింగ్ చేయాల్సి ఉన్నా మున్సిపల్ సిబ్బంది పట్టించుకోవడం లేదు. కేవలం చెత్త సేకరణ మాత్రం కొన్ని ప్రాంతాల్లో ప్రతి నిత్యం, మరికొన్ని ప్రాంతాల్లో రెండు రోజులకు ఒకసారి జరుగుతుంది. ఇక ఫాగింగ్ ఊసే లేకుండా పోయింది. దీంతో దోమల విజృంభనతో నగర ప్రజలు అనారోగ్యానికి గురవుతునే ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నగరంలో దోమల నివారణ కోసం ఫాగింగ్, పారిశుధ్యం పనులు చేపట్టాలని, డ్రెయినేజీలు, ఖాళీ ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండ చర్యలు చేపట్టాలని నగరవాసులు కోరుతున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం





సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే.. మల్లారంలో నిధుల ప్రొసీడింగ్ కాపీని అందజేస్తున్న దృశ్యం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) పేదలకు వరం లాంటిదని, ఆపద సమయంలో కేసీఆర్ పేదలను ఆదుకుంటున్నారని ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. నగరంలోని తన నివాసంలో శనివారం ఎమ్మెల్యే పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 5,854 మంది లబ్ధిదారులకు రూ.20.35కోట్ల చెక్కులను అందజేశామని తెలిపారు. నుడా డైరెక్టర్ అభిలాష్‌రెడ్డి, మధుసూదన్ పాల్గొన్నారు.

లింగేశ్వర గుట్ట పరిశీలన

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం లింగేశ్వర గుట్టను శనివారం ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఘనంగా స్వాగతం పలికారు. లింగేశ్వర గుట్ట పిట్ల కృష్ణ మహరాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి బాజిరెడ్డికి ఆశీస్సులను అందజేశారు. అనంతరం ఆర్టీసీ చైర్మన్ గుట్టపై మిషన్ భగీరథ పనులకు సంబంధించి రూ. 4లక్షల ప్రొసిడింగ్ పత్రాన్ని కృష్ణ మహారాజ్‌కు అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, పాల్దా సొసైటీ చైర్మన్ జితేందర్, మల్లారం సర్పంచ్ నగేష్, బీఆర్ఎస్ నాయకులు మధుకర్‌రావు, బానోత్ ప్రేమ్‌నాయక్ పాల్గొన్నారు.

మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళి





తెయూ క్యాంపస్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు.. సాక్షి యూనిట్ కార్యాలయంలో..



డిచ్‌పల్లి ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి



డిచ్‌పల్లిలో నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

డిచ్‌పల్లి/తెయూ(డిచ్‌పల్లి)/నిజామాబాద్‌నాగారం/ఖలీల్‌వాడి/ధర్పల్లి: నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో శనివారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని కాంగ్రెస్ నాయకులు, వైఎస్సార్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ యూనివర్సిటీలో వైఎస్సార్‌టీపీ విద్యార్థి సంఘ నాయకులు కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. డిచ్‌పల్లిలోని ప్రభుత్వ క్లస్టర్ ఆస్పత్రిలో కాంగ్రెస్ పార్టీ రూరల్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. డిచ్‌పల్లిలోని సాక్షి యూనిట్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది వైఎస్సార్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అలాగే డిచ్‌పల్లిలోని కేఎస్‌ఆర్ గార్డెన్స్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి, ధర్పల్లిలో మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నాయకుడు అరికెల నర్సారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. నగరంలోని పెద్దబజార్‌లో వైఎస్‌ఆర్ స్కూటర్ రిపేరింగ్‌షాప్ వద్ద వైఎస్సార్ అభిమాని బిక్షపతి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలువేసి పండ్లు పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో కాంగ్రెస్ నేతలు వైఎస్సార్‌కు ఘన నివాళులు అర్పించారు. జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పాగంగారెడ్డి, శేఖర్ గౌడ్, వేణురాజ్, నరేందర్‌గౌడ్, లింగం ఉన్నారు.



నగరంలో వైఎస్సార్ అభిమానుల ఆధ్వర్యంలో..



నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



ధర్పల్లిలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

దళితులపై వివక్ష ఘటనపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న మాలమహానాడు ప్రతినిధులు

నిజామాబాద్‌నాగారం: ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని జగదేవ్పూర్ మండలం తిమ్మాపూర్‌లో జరిగిన దళితులపై కులవివక్ష ఘటనపై చర్యలు తీసుకోవాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు ఆనంపల్లి ఎల్లయ్య అన్నారు. నగరంలోని జిల్లా మాల వధూవరుల కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల వివక్ష ఘటనలో గ్రామపెద్దలు, వారికి సహకరించిన వారందరి మీద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. నాయకులు నాగరాజు, నాంది వినయ్, బత్తుల కిష్టయ్య, విజయ్, దయానంద్ సాస్ కాంబ్లీ, గంగాధర్, రాజేందర్, ప్రసాద్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు



రెంజల్(బోధన్): రెంజల్ మండల కేంద్రంలో రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 11వ రోజు శనివారం కొనసాగాయి. ఈసందర్భంగా రైతులు సమ్మె శిబిరం నుంచి గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. పాలకులు బందల్ల రోడ్డు పనులు పూర్తి చేయించేలా కనువిప్పు కలిగించాలని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. బోయి సంఘం ప్రతినిధులు పాముల శంకర్, పిల్లి రాజన్న, పెద్దబోయి ఆజన్న, శంకర్, గంగాధర్, శ్రీనివాస్, చుక్కరాజుగౌడ్, బుజ్జి పాల్గొన్నారు.

ప్రభుత్వ హాస్టళ్లలో సౌకర్యాలు కల్పించాలి



నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో సౌకర్యాలు కల్పించాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి సీటు ఇవ్వాలని పీడీఎస్‌యూ నగర ఉపాధ్యక్షురాలు దేవిక డిమాండ్ చేశారు. కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్‌లో శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హాస్టళ్లలో పెరిగిన మెస్ చార్జీలను వెంటనే అమలు చేయాలన్నారు. నిఖిల్, గంగాధర్, ప్రమోద్ ఉన్నారు.

పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు

నిజామాబాద్‌అర్బన్: బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేటి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో శనివారం సంఘ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు 7సంవత్సరాలుగా పదోన్నతులు లేవని, 5సంవత్సరాలుగా బదిలీలు లేక ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలన్నారు. సంఘ నాయకులు గోపాలకృష్ణ, మోహన్, రమేష్, రాజు, మహేందర్, రామకృష్ణ, సంజీవ్, రమణ స్వామి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

వరంగల్‌కు తరలిన బీజేపీ నాయకులు



మోదీ సభకు తరలివెళ్తున్న నాయకులు

సుభాష్‌నగర్: వరంగల్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సభకు నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి రాష్ట్ర నాయకుడు ధన్‌పాల్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బీజేపీ నేతలు శనివారం తరలివెళ్లారు. భారీ కాన్వాయ్‌ని ధన్‌పాల్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. రూ.6100 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవానికి ప్రధాని విచ్చేస్తున్నారని గుర్తుచేశారు. బీజేపీపై ప్రజలకు విశ్వాసముందని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాషాయజెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తంచేశారు. నాయకులు, కార్పొరేటర్లు పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, నాగోల్ల లక్ష్మీనారాయణ, సుధీర్, శ్రీధర్, వినోద్‌రెడ్డి, రోషన్, పవన్, గట్ల గంగాధర్, భాస్కర్‌రెడ్డి, కిరణ్, కార్తీక్, ఆశిష్, సురేష్, సాయి, తదితరులు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే



రామడుగులో మాట్లాడుతున్న నగేష్‌రెడ్డి

ధర్పల్లి: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సునామీ సృష్టించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని రామడుగు, మైలారం, కేసారం గ్రామాల్లో శనివారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన గ్రామంలోని ఇంటింటికీ తిరిగి డిక్లరేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ లబ్ధిదారులకు నెలకు రూ. 4వేల పింఛన్ అందజేస్తామన్నారు. పోడు భూముల పంపిణీతోపాటు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. నాయకులు బాలరాజ్, నర్సయ్య, రాజేష్, మహేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

బాధిత కుటుంబాలకు పరామర్శ

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్, మిట్టాపల్లి గ్రామాల్లో ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను శనివారం మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ రూరల్ ఇన్‌చార్జి డాక్టర్ భూపతిరెడ్డి పరామర్శించారు. డీసీసీ ప్రధానకార్యదర్శి భాస్కర్‌రెడ్డి, అమృతాపూర్‌గంగాధర్, వాసుబాబు, ధర్మాగౌడ్ తదితరులున్నారు.

అనాథ పిల్లలకు నోట్‌బుక్స్ పంపిణీ



నిజామాబాద్‌నాగారం: మాక్లూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 6వ తరగతి చదువుతున్న అనాథ పిల్లలకు శనివారం శ్రీలక్ష్మీచేయూత సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు, నోట్‌బుక్కులు, పెన్నులు అందజేశారు. అధ్యక్షులు రమణాచారి, లక్ష్మన్, ధీరజ్ ఆగర్వాల్, చిటికెల రవీందర్, గన్నారం పూర్ణచందర్‌లు పాల్గొన్నారు.

బాస పోశెట్టి వర్ధంతి సభ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవనంలో శనివారం సామాజిక సేవ కార్యకర్త, పద్మశాలి సంఘం వ్యవస్థాపకులు దివంగత బాస పోశెట్టి వర్ధంతి సభ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రముఖ వైద్యులు రవీంద్రనాథ్ సూరి మాట్లాడుతూ.. పోశెట్టి సేవలను కొనియాడారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

ఊర పండుగ ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న శివాజీనగర్ మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు

నిజామాబాద్ సిటీ: నగరంలో నేడు జరగనున్న ఊరపండుగకు సంబంధించి గ్రామ దేవతల ప్రతిమల తయారీ ప్రక్రియను శనివారం శివాజీనగర్ మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు పరిశీలించారు. ఈసందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. నగరంలోని వడ్లదాతిలో వివిధ ప్రాంతాల్లో ప్రతిష్ఠించే గ్రామ దేవతల విగ్రహాల తయారీ పూర్తయిందన్నారు. శివాజీనగర్ మున్నూరుకాపు సంఘ అధ్యక్షుడు గాండ్ల లింగం, ఉపాధ్యక్షుడు నరేందర్, ప్రధాన కార్యదర్శి శెట్టి రాజు, సంయుక్త కార్యదర్శి నాంచారి యతిన్, కోశాధికారి ఆర్మూర్ రత్నాకర్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,900	వెండి (కిలో)	74,500
22 క్యారెట్స్	55,950	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	240
		లైవ్	180
స్కిన్‌లెస్	280	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	100	130	గాజరుగడ్డ	30	60
బెండకాయ	35	70	పచ్చిమిర్చి	90	130
బీరకాయ	35	70	దోసకాయ	20	40
దొండకాయ	35	70	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	120	150	గోబిగడ్డ	15	30
కాకరకాయ	50	70	గోబిపువ్వు	40	60
వంకాయ	20	40	బీట్‌రూట్	30	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	50	70	చామగడ్డ	40	60
కొత్తిమీర	50	70	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	80	110
క్యాప్సికం	40	60			

– ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1: రంగబలి(తెలుగు)- 1.30; సర్కిల్(తెలుగు)-4.30; ఎస్‌పీవై(తెలుగు)-7.30; ఓ సాతియ(తెలుగు)-10.20
- స్క్రీన్-2: భాగ్‌సాలే(తెలుగు)-10.30,4.40 7.25,10.30; ఇన్‌సైడ్స్ ది రెడ్ డీ-1.25
- స్క్రీన్-3: సామజవరగమన(తెలుగు) -10.35 , 1.20,4.30,7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: సామజవరగమన(తెలుగు)-12.10; రంగబలి(తెలుగు)-3.10, 9.50; ఆదిపురుష్(తెలుగు)3డీ- 6.05
- స్క్రీన్-2: ఇన్‌సైడ్స్(తెలుగు)-11.20,7:11; పీఎం(తెలుగు)-1.50; ఇన్‌సైడ్స్(ఇంగ్లీష్)-4.55,10.05; భాగ్‌సాలే(తెలుగు)-7.25
- స్క్రీన్-3: సర్కిల్(తెలుగు)-1.10; ఎస్‌పీవై(తెలుగు)-4.00; సామజవరగమన(తెలుగు)- 7.10; ఓ సాతియ(తెలుగు)-10.10
- స్క్రీన్-4: భాగ్‌సాలే(తెలుగు)-1.05; లులీ(తెలుగు)-3.45; రుద్రాంగి(తెలుగు)-6.30; సత్యప్రేమ్‌కథ(హిందీ)-9.30

దేవి: ఎస్‌పీవై(తెలుగు)-11.15, 2.15; రుద్రంగి-6.15,9.15

నటరాజ్: సామజవరగమన

లలితామహల్: రంగబలి

విజయ్: ఆది పురుష్ (తెలుగు)